# ప్రవాహ విద్యుత్తు

1. నిశ్చల స్థితిలోనున్న విద్యుదావేశాల గురించి తెలుపు శాస్త్రాన్ని --------------------------------- అంటారు.
2. ప్రమాణ కాలంలో ఏదేని వాహక మధ్యచ్ఛేదం గుండా ప్రవహించే ఆవేశాన్ని ------------- అంటారు.
3. విద్యుత్తు ప్రవాహానికి ప్రమాణాలు -------------------------
4. విద్యుత్తు ప్రవాహాన్ని ------------------- తో కొలుస్తారు.
5. కరంటు కు సూత్రము i = ------------------------------
6. విద్యుత్తు పొటెన్షియల్‌కు ప్రమాణము -------------------------------
7. విద్యుత్తు పొటెన్షియల్ సూత్రము ----------------------------
8. విద్యుత్ జనకం యొక్క పొటెన్షియల్ భేదాన్ని --------------------- అంటారు.
9. సాంప్రదాయక విద్యుత్తు ప్రవాహము --------------------- ప్రవాహము.
10. విద్యుచ్ఛాలక బలము (e.m.f) ప్రమాణాలు --------------------------------------
11. బ్యాటరీ గుర్తు ----------------------------
12. ఒక బ్యాటరీ ఋణ ధృవాన్ని మరో బ్యాటరీ ధన ధృవంతో సంధించడం వల్ల ఏర్పడే అమరికను ------ అంటారు.
13. --------- సంధానము చేసినపుడు వలయంలో ఎక్కువ విద్యుత్ పొటెన్షియల్ భేధం కలుగుతుంది.
14. శ్రేణి సంధానంలో మొత్తం పొటెన్షియల్ భేధం ----------------- ల మొత్తానికి సమానము.
15. --------- ను విద్యుత్తు వలయాన్ని జతచేయడానికి, లేదా విడదీయడానికి ఉపయోగిస్తారు.
16. బ్యాటరీల సమాంతర సంధానంలో వాటి ఫలిత పొటెన్షియల్ భేధం, సంధానము చేయబడిన బ్యాటరీలలోని ------- వున్న బ్యాటరీ పొటెన్షియల్ భేధానికి సమానము.
17. 1v, 2v, 1.5v ల e.m.f లు గల బ్యాటరీలను శ్రేణి సంధానము చేస్తే ఫలిత e.m.f -------------------
18. 1V, 2V,1.5V ల e.m.f లు గల బ్యాటరీలను సమాంతర సంధానము చేస్తే ఫలిత e.m.f -----------------
19. ఒక వాహకంలో 5 ని॥ లలో 90 కూలూంబుల ఆవేశం ప్రవహిస్తే ఆ వాహకంలోని విద్యుత్తు ప్రవాహము ---- ఆంపియర్లు.
20. విద్యుత్తు పొటెన్షియల్ ను -------------------------- తో కొలుస్తారు.
21. ఒక పదార్థము విద్యుత్తు ప్రవాహాన్ని వ్యతిరేకించే లక్షణాన్ని ------------------ అంటారు.
22. వలయంలో నిరోధాన్ని కలిగించే ఏ వాహకాన్ని అయినా --------------------------- అంటారు.
23. వాహకానికి గల నిరోధక లక్షణాన్ని ----------------------- అంటారు.
24. వాహకత్వం నిరోధానికి ---------------- వుంటుంది.
25. నిరోధానికి ప్రమాణము --------------------
26. నిరోధానికి గుర్తు --------------------------
27. ఓమ్ నియమం ప్రకారం వాహకంలోని విద్యుత్తు ప్రవాహము ఆ వాహకం రెండు చివరల మద్యనున్న పొటెన్షియల్ భేధానికి ---------------------------------------------------- లో వుంటుంది.
28. వోల్ట్ / ఆంపియర్ = ------------------------------
29. వాహకం ఉష్ణోగ్రత స్థిరంగా వున్నపుడు దానికి కలుగజేసిన పొటెన్షియల్ భేధం ఎంతైనా వాహక నిరోధం మాత్రం --------------గా వుంటుంది.
30. ఓమ్ నియమాన్ని పాటించే వాహకాలను ---------------------------- అంటారు.
31. ఓమీయ వాహకాలకు ఉదాహరణ ---------------------
32. ఓమీయ వాహకాలకు కరంటు మరియు పొటెన్షియల్ భేధముల మధ్య గీచిన గ్రాఫు ఆకారము ----------------
33. ఓమీయ వాహకాలను -------------------------------- అనికూడా అంటారు.
34. ఓమ్ నియమాన్ని పాటించని వాహకాలను ------------------------ అంటారు.

35. అఓమీయ వాహకాలకు కరంటు మరియు పొటెన్షియల్ భేధముల మధ్య గీచిన గ్రాఫు ఆకారము ----------------------
36. అఓమీయ వాహకాలకుదాహరణ ---------------------------
37. ఒక వలయంలో విద్యుత్తు ప్రవాహాన్ని నియంత్రించేందుకు ------------------ నుపయోగిస్తారు.
38. రియోస్టాటుకు గుర్తు ---------------------------
39. వాహక నిరోధం దాని పొడవుకు -------------------- వుంటుంది.
40. వాహక నిరోధం దాని మధ్యచ్ఛేద వైశాల్యానికి ------------------------ వుంటుంది.
41. ప్రమాణ పొడవు, ప్రమాణ మధ్యఛ్ఛేద వైశాల్యం వున్న వాహకపు నిరోధాన్ని ----------- అంటారు.
42. విశిష్ట నిరోధం ప్రమాణాలు ------------------------------
43. నిరోధం యొక్క విలోమాన్ని ----------------------- అంటారు.
44. వాహకత్వం ప్రమాణాలు ---------------------------
45. ఒక వలయంలో చివరినుండి చివరికి కలిపిన నిరోధాలగుండా ఒకే విద్యుత్తు ప్రవాహం ఒకే మార్గంలో ప్రవహిస్తుంటే అవి ---------------------------------- సంధానంలో ఉన్నాయంటారు.
46. శ్రేణి సంధానంలో నిరోధాల మధ్య పొటెన్షియల్ భేధం = ---------------------
47. శ్రేణి లో కలిపిన నిరోధాలలో ఒకే -------------------------------------- వుంటుంది.
48. నిరోధాలు శ్రేణి లో కలుపబడియున్నపుడు ఫలిత నిరోధము ----------------------- కు సమానము.
49. ఒక వలయంలోని నిరోధాలు ఉమ్మడి టెర్మినలుకు కలుపబడి వాటి మధ్య ఒకే పొటెన్షియల్ భేధం వుంటే అవి ---------------------------------- సంధానంలో వున్నా యంటారు.
50. నిరోధాలను సమాంతర సంధానం చేసినపుడు వాటి మధ్య ఒకే -------------- వుంటుంది.
51. సమాంతర సంధానం చేసినపుడు ఫలిత నిరోధం యొక్క వ్యుత్క్రమం ----------------- కి సమానము.
52. శ్రేణి సంధానంలో ఫలిత నిరోధము విడి నిరోధాల కంటె ---------------------
53. సమాంతర సంధానంలో ఫలిత నిరోధము విడి నిరోధాలకంటె ------------------
54. $6\,\Omega$, $12\,\Omega$ లను శ్రేణి సంధానం చేసినపుడు ఫలిత నిరోధం ----------
55. $6\,\Omega$, $12\,\Omega$ లను సమాంతర సంధానం చేసినపుడు ఫలిత నిరోధం -----------
56. $100\,\Omega$, $1\,\Omega$ లను సమాంతర సంధానం చేసినపుడు ఫలిత నిరోధం -------------
57. నిరోధాలను శ్రేణిలో కలిపితే మొత్తం ----------------- వాటి మధ్య విభజింపబడుతుంది.
58. నిరోధాలను సమాంతరంగా కలిపితే మొత్తం ---------------- వాటి మధ్య విభజింపబడుతుంది.
59. ఒక వలయంలో మూడు నిరోధాల శ్రేణి సంధాన ఫలితం $100\,\Omega$ . రెండు నిరోధాలు $20\,\Omega$ , $30\,\Omega$ అయిన మూడవ నిరోధం విలువ --------------
60. బ్యాటరీ లో -------------- శక్తి ------------- శక్తిగా మారును.
61. నిరోధం గుండా విద్యుత్తు ప్రవహిస్తే ------------------- జనిస్తుంది.
62. $Q = mst$ లో $S$ ను -------- అంటారు.
63. విశిష్టోష్ణం ప్రమాణాలు -----------------
64. ఒక నిరోధంలో విద్యుత్తు ప్రవాహం వల్ల జనించిన ఉష్ణరాశి, -------- లకు అనులోమానుపాతంలో వుండును.
65. విద్యుత్ పనిరేటుని -------------------- అంటారు.
66. సామర్ధ్యానికి ప్రమాణము -------------------------
67. ఒక జౌల్ పని ఒక సెకను కాలంలో జరిగితే విద్యుత్ సామర్థ్యాన్ని ---------------------- అంటారు.
68. విద్యుత్ సామర్ధ్యానికి ప్రమాణాలు ----------------------------
69. ఒక విద్యుత్ సాధనము విద్యుత్ శక్తిని వినియోగించుకొనే రేటుని దాని --------------- గా నిర్వచిస్తారు.
70. $W = JQ$ లో $J$ ను -------------------------------- అంటారు.
71 $J$ విలువ -------------------------------------

72. ఇళ్ళలో వినియోగించే విద్యుచ్ఛక్తిని --------------------ల లో కొలుస్తారు.

73. 1 కిలో వాట్ అవర్ = ---------------------- వాట్ సెకనులు

74. 1 వాట్ అవర్ = ------------ వాట్ సెకనులు.

75. విద్యుత్ ప్రవహింపజేయడం వల్ల ద్రావణాలు వియోగం చెందే ప్రక్రియను --------------- అంటారు.

76. విద్యుద్విశ్లేష్యాన్ని కలిగియుండి, విద్యుద్విశ్లేషణ చేయడానికి వీలున్న పాత్రను ----------- అంటారు.

77. విద్యుద్విశ్లేషణ వల్ల విద్యుద్విశ్లేష్యం యొక్క ----------------- మారదు.

78. విద్యుద్విశ్లేషణంలో విద్యుద్విశ్లేష్యం నుండి విడుదలయ్యే అయానుల ద్రవ్యరాశి ----------------కి అనులోమానుపాతంలో వుంటుంది.

79. $m = zit$ లో $z$ ను ----------------------- అంటారు.

80. విద్యుత్ రసాయన తుల్యాంకము(e.c.e) ప్రమాణాలు -------------------

81. విద్యుద్విశ్లేష్యం గుండా ఒక కులూంబ్ ఆవేశం ప్రవహించినపుడు విడుదలయ్యే అయానుల ద్రవ్యరాశిని ---- అంటారు.

82. ఒక పరమాణువు భారం, దాని వేలెన్సీల నిష్పత్తిని -------------- లేదా -------- అంటారు.

83. $m_1 : m_2 : m_3$ = ________________________

84. విద్యుద్విశ్లేషణ ద్వారా ఎక్కువ ధర వున్న లోహాలనున లేదా త్వరగా క్షమం గాని లోహాలను వేరే లోహంపై పల్చగా పూత పూయడాన్ని ---------------------- అంటారు.

85. విద్యుద్విశ్లేషణ పద్ధతిలో అక్షరాలు చెక్కియున్న దిమ్మెనుండి ఒక ప్రతిని తయారు చేయడాన్ని ------ అంటారు.

86. విద్యుద్విశ్లేషణ నియమాలను ప్రతిపాదించినది -----------------

87. రాగి పూతను ఏర్పరుచుటకు వాడు విద్యుద్విశ్లేష్యం -----------------------------

88. రాగి ( కాపర్ ) విద్యుత్ రసాయన తుల్యాంకము విలువ ---------------------

89. విద్యుత్ ప్రవహిస్తున్న పొడవైన వాహకానికి దగ్గరగా నున్న ఏదైనా బిందువు వద్ద అయస్కాంత ప్రేరణ ----------

90. అయస్కాంత క్షేత్రంలో ఉంచిన విద్యుత్ ప్రవహిస్తున్న వాహకంపై బలం -----------------

91. అయస్కాంత క్షేత్రంలో ఉంచిన విద్యుత్ ప్రవహిస్తున్న వాహకంపై పనిచేసే బలం దిశను ------------ నియమం ద్వారా తెలుసుకొనవచ్చును.

92. ఫ్లెమింగ్ ఎడమచేతి నియమము ప్రకారం వాహకంపై బలదిశ ను -------------------- చూపుతుంది.

93. విద్యుత్ ప్రవహిస్తున్న వాహకం ఒక ---------------------- లా కూడా పనిచేస్తుంది.

94. విద్యుత్ శక్తిని యాంత్రిక శక్తిగా మార్చేది -------------------------

95. మోటారు లోని దీర్ఘచతురస్రాకార తీగచుట్టను ---------------------- అంటారు.

96. RPM యొక్క పూర్తి రూపము -----------------------------

97. మోటారులో విద్యుత్ ప్రవాహ దిశను మార్చే పరికరం ------------------------------

98. ఏకాంతర విద్యుత్ మోటార్లలో ------------------------- అవసరం ఉండదు.

99. సమ అయస్కాంత క్షేత్రంలో ఉంచిన విద్యుత్ ప్రవహిస్తున్న తీగపై --------- పనిచేయడం వల్ల అది అవిచ్ఛిన్నంగా భ్రమణం చేస్తుంది.

100. వలయంలో విద్యుత్ జనకం లేకుండా మారుతున్న అయస్కాంత క్షేత్రం నుండి విద్యుత్ శక్తిని ఉత్పత్తి చేసు ఒక సామాన్య ప్రక్రియను ----------------------------------------- అంటారు.

101. దండయస్కాంతం, తీగచుట్టల మధ్య సాపేక్ష చలనం వల్ల తీగచుట్టలో --------------- ప్రేరేపించబడుతుంది.

102. తీగచుట్ట గుండా పోయే అయస్కాంత అభివాహంలోని మార్పు దానిలో -------------------- ఏర్పరుస్తుంది.

103. వలయం లోని ప్రేరిత విద్యుచ్ఛాలక బలం, ఋణాత్మకంగా మారే --------- కి సమానంగా వుంటుంది.

104. ఫారడే విద్యుదయస్కాంత ప్రేరణ నియమం ప్రకారం ప్రేరిత విద్యుచ్ఛాలక బలం = ---------------

105. వలయంలోని ప్రేరిత విద్యుత్ ప్రవాహం దానిని ఉత్పత్తి చేయడానికి అవసరమైన మార్పుని ------ దిశలో వుంటుంది.

106. ఫ్లెమింగ్ కుడిచేతి నిబంధనలో ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను సూచించే వేలు -----------------

107. యాంత్రిక శక్తిని విద్యుత్ శక్తిగా మార్చేది ----------------------

108. ------------- విద్యుదయస్కాంత ప్రేరణ అనే నియమాన్ని అనుసరించి పనిచేస్తుంది.

109. స్వయం ప్రేరకత్వం L = ---------------------------------------

110. స్వయం ప్రేరకత్వం ప్రమాణాలు -------------------------

111. ఒక తీగచుట్టలోని విద్యుత్ ప్రవాహంలోని మార్పు వలన దగ్గరగానున్న మరొక తీగచుట్టలో ప్రేరిత విద్యుచ్ఛాలక బలం ఉత్పత్తి అవడాన్ని --------------------- అంటారు.

112. ట్రాన్స్‌ఫార్మర్ -------------------------- అనే నియమం పై ఆధారపడి పనిచేస్తుంది.

113. అన్యోన్య ప్రేరకత్వం ప్రమాణాలు ----------------------

114. విద్యుదయస్కాంత ప్రేరణ ద్వారా ఎ.సి వోల్టేజి పరిమాణాన్ని పెంచడానికి లేదా తగ్గించడానికి ఉపయోగపడే విద్యుత్ సాధనం

115. గౌణ వేష్టణం చుట్ల సంఖ్య($N_2$) ప్రధాన వేష్టణంలోని చుట్ల సంఖ్య($N_1$) కన్నఎక్కువ వుంటే ఆ ట్రాన్స్‌ఫార్మర్ ని --అంటారు.

116. స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్ లో నిర్గమ వోల్టేజి నివేశ వోల్టేజి కన్న --------------------- వుంటుంది.

117. గౌణ వేష్టణంలోని చుట్ల సంఖ్య ప్రధాన వేష్టణం లోని చుట్ల సంఖ్య కన్న తక్కువ వుంటే ఆ ట్రాన్స్‌ఫార్మర్‌ని --- అంటారు.

118. స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్ లో నిర్గమ వోల్టేజి నివేశ వోల్టేజి కన్న ----------------- వుంటుంది.

119. ట్రాన్స్‌ఫార్మర్ సూత్రం -------------------------------

120. అధిక వోల్టేజిని తక్కువ విద్యుత్ ప్రవాహంతో సరఫరా చేయడం వల్ల ----------------- తగ్గించవచ్చు.

121. ఒక ప్రదేశంలోని అధిక వోల్టేజిని సరఫరా చేసే విద్యుత్ వ్యవస్థని -------------- అంటారు.

122. ట్రాన్స్‌ఫార్మర్ లో విద్యుత్ సామర్థ్య దుర్వ్యయాలను తగ్గించడానికి ------------------ వాడుతారు.

123. వాహకపు విశిష్ట నిరోధంΓ = --------------------------



124. ఒక హీటరు మీద 1000 W అని గుర్తించబడినది. అయిన ఒక గంటలో అది ఖర్చుచేయు శక్తి----------------------

125. విద్యుత్ పని ఉత్పత్తి చేసే ఉష్ణరాశి Q = ---------------------------------------------

## జతపరుచుము

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. విద్యుత్ ప్రవాహం | ( ) | A) ఓమ్ మీటర్ | 6. విద్యుత్ ప్రవాహం | ( ) | A) వోల్టులు |
| 2. పొటెన్షియల్ భేధం | ( ) | B) ఓమ్ | 7. విద్యుత్ పొటెన్షియల్ | ( ) | B) ఆంపియర్ సెకను |
| 3. విద్యుత్ నిరోధం | ( ) | C) మో/మీటర్ | 8. బ్యాటరీ | ( ) | C) టాప్‌కీ |
| 4. వాహకత్వం | ( ) | D) ఆంపియర్ | 9. విద్యుత్ వలయాన్ని జత చేయుట | ( ) | D) ఆమ్మీటర్ |
| 5. విశిష్టనిరోధం | ( ) | E) ఓల్ట్ | 10. విద్యుదావేశానికి ప్రమాణాలు | ( ) | E) విద్యుత్ జనకం |



| | | | | | |
|---|---|---|---|---|---|
| 11. కమ్యుటేటర్ | ( ) | A) రసాయన శక్తిని విద్యుత్ శక్తిగా మార్చుట | 16. ఆమ్మీటరు | ( ) | A) లోహ వాహకాలు |
| 12. డైనమో | ( ) | B) యాంత్రిక శక్తిని విద్యుత్ శక్తిగా మార్చుట | 17. వోల్ట్ మీటరు | ( ) | B) అర్ధ వాహకాలు |
| 13. మోటారు | ( ) | C) పరస్పర ప్రేరణ | 18. నిరోధము | ( ) | C) విద్యుత్ ప్రవాహము |
| 14. ట్రాన్స్‌ఫార్మర్ | ( ) | D) విద్యుత్ శక్తిని యాంత్రిక శక్తిగా మార్చుట | 19. రేఖీయ వాహకాలు | ( ) | D) ఓములు |
| 15. బ్యాటరీ | ( ) | E) విద్యుత్ ప్రవాహ దిశను మార్చుట | 20. అ ఓమీయ వాహకాలు | ( ) | E) పొటెన్షియల్ భేధం |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 21. ఉష్ణ యాంత్రిక తుల్యాంకము | ( ) | A) కిలోవాట్ అవర్ | 26. బ్యాటరీ | ( ) | A)  |
| 22. విద్యుత్ సామర్థ్యం | ( ) | B) జౌళ్ళు / కెలోరి | 27. నిరోధం | ( ) | B)  |
| 23. విద్యుత్ వినియోగం | ( ) | C) వాట్ | 28. టాప్ కీ | ( ) | C) |
| 24. విద్యుత్ రసాయన తుల్యాంకం | ( ) | D) కెలోరి | 29. ఆమ్మీటర్ | ( ) | D) |
| 25. ఉష్ణం కొలిచేది | ( ) | E) గ్రామ్ / కులూంబ్ | 30. వోల్టుమీటర్ | ( ) | E)  |

| | | | | |
|---|---|---|---|---|
| 31. | శ్రేణి సంధానంలో ఫలిత నిరోధం | (     ) | A) | $1/R = 1/R_1 + 1/R_2 + 1/R_3 + \text{--------}$ |
| 32. | సమాంతర సంధానంలో ఫలిత నిరోధం | (     ) | B) | ఆంపియర్‌లు |
| 33. | విద్యుత్ ప్రమాణం | (     ) | C) | ఓమ్‌లు |
| 34. | నిరోధం | (     ) | D) | $R = R_1 + R_2 + R_3 + \text{--------}$ |
| 35. | ఓమ్ సూత్రము | (     ) | E) | $V = iR$ |

| | | | | |
|---|---|---|---|---|
| 36. | పని | (     ) | A) | $36\times10^5$ జౌళ్ళు |
| 37. | 1 కిలో వాట్ | (     ) | B) | $10^6$ వాట్స్ |
| 38. | 1 మెగా వాట్ | (     ) | C) | 4.18జౌళ్ళు / కెలొరి |
| 39. | జౌల్ స్థిరాంకము | (     ) | D) | $i^2Rt$ |
| 40. | 1 కిలో వాట్ అవర్ | (     ) | E) | 1000 వాట్స్ |

## జవాబులు

1) స్థిర విద్యుత్ 2) విద్యుత్ ప్రవాహము 3) ఆంపియర్లు 4) అమ్మీటరు 5) $q/t$ 6) వోల్టు 7) $V = W/q$ 8) వోల్టేజి 9) ధనావేశ 10) వోల్టు 11)  12) శ్రేణి సంధానము 13) శ్రేణి 14) విడి పొటెన్షియల్ భేధాల 15) టాప్ కీ 16) గరిష్ట పొటెన్షియల్ బేధము 17) 4.5 వోల్టులు 18) 2 వోల్టులు 19) 0.3 ఆంపియర్లు 20) వోల్ట్ మీటర్ 21) విద్యున్నిరోధము 22) నిరోధకం 23) వాహకత్వం 24) వ్యతిరేకం 25) ఓమ్ 26)  27) అనులోమానుపాతం 28) ఓమ్ 29) నిరోధం 30) ఓమీయ వాహకాలు 31) లోహాలు 32) సరళరేఖ 33) రేఖీయ వాహకాలు 34) అ ఓమీయ వాహకాలు 35) వక్ర రేఖ 36) విద్యుద్విశ్లేష్యాలు, అర్థ వాహకాలు 37) రియోస్టాటు 38)  39) అనులోమానుపాతం 40) విలోమానుపాతం 41) విశిష్ట నిరోధం 42) ఓమ్ మీటరు 43) వాహకత్వం 44) మో/మీటరు 45) శ్రేణి 46) $V = V_1 + V_2 + \text{--}$ 47) విద్యుత్ ప్రవాహం 48) విడి నిరోధాల మొత్తానికి 49) సమాంతర 50) పొటెన్షియల్ భేధం 51) విడి నిరోధాల వ్యుత్క్రమాల మొత్తానికి 52) ఎక్కువ 53) తక్కువ 54) 18 ఓమ్‌లు 55) 4 ఓమ్‌లు 56) 0.99 ఓమ్‌లు 57) పొటెన్షియల్ భేధం 58) విద్యుత్ 59) 50 ఓమ్‌లు 60) రసాయన శక్తి, విద్యుత్ 61) ఉష్ణం 62) విశిష్టోష్ణం 63) కెలొరీ/గ్రా$^0$సెంటిగ్రేడు 64) కరంటు వర్గం ($i^2$), నిరోధం ( R), కాలం (t) 65) విద్యుత్ సామర్థ్యం 66) జౌల్ / సెకను లేదా వాట్ 67) వాట్ 68) వోల్టు ఆంపియర్ లేదా వాట్ 69) వాటేజ్ 70) ఉష్ణ యాంత్రిక తుల్యాంకము 71) 4.18 జౌ/ కె 72) కిలోవాట్ అవర్ 73) $36\times10^5$ 74) 3600 75) విద్యుద్విశ్లేషణం 76) వోల్టామీటరు 77) గాఢత 78) దానిగుండా ప్రవహించే విద్యుత్తు, ప్రవహించిన కాలము 79) విద్యుత్ రసాయన తుల్యాంకం 80) గ్రామ్ / కులూంబ్ 81) విద్యుత్ రసాయన తుల్యాంకం 82) తుల్యాంక భారం 83) $z_1: z_2: z_3$ or $E_1: E_2: E_3$ 84) ఎలక్ట్రో ప్లేటింగ్ 85) ఎలక్ట్రో టైపింగ్ 86) ఫారడే 87) కాపర్ సల్ఫేట్ 88) 0.0003294 గ్రామ్/కులూంబ్ 89) $B = \mu_0/2\pi \times i/R$ 90) $F = ilB$ 91) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన 92) బొటనవేలు 93) అయస్కాంతం 94) విద్యుత్ మోటారు 95) ఆర్మేచర్ 96) Rotations Per Munuite 97) కామ్యుటేటర్ 98) కామ్యుటేటర్ 99) టార్క్ 100) విద్యుదయస్కాంత ప్రేరణ 101) విద్యుత్ 102) ప్రేరిత విద్యుచ్ఛాలక బలం 103) అయస్కాంత అభివాహానికి 104) $-N\,(d\phi_B/dt)$ 105) వ్యతిరేకించే 106) మధ్యవేలు 107) డైనమో 108) డైనమో 109) $-\varepsilon/(di/dt)$ 110) హెన్రీ 111) అన్యోన్య ప్రేరణ 112) అన్యోన్య ప్రేరణ 113) హెన్రీ 114) ట్రాన్స్‌ఫార్మర్ 115) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్ 116) ఎక్కువ 117) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్ 118) తక్కువ 119) $V_2/V_1 = n_2/n_1 = i_1/i_2$ 120) విద్యుత్ సామర్థ్య దుర్వ్యయాలను 121) పవర్ గ్రిడ్ 122) ఇనుప కోర్ 123) $RA/l$ 124) 1 కిలో వాట్ అవర్ 125) $Q = i^2Rt/j$

## జతపరుచుట

1) D 2) E 3) B 4) C 5) A
6) D 7) A 8) E 9) C 10) B
11) E 12) B 13) D 14) C 15) A
16) C 17) E 18) D 19) A 20) B

21) B 22) C 23) A 24) E 25) D
26) B 27) E 28) A 29) C 30) D
31) D 32) A 33) B 34) C 35) E
36) D 37) E 38) B 39) C 40) A